క్లుప్తంగా

కొణిదెనలో నేడు ఇంటింటా ఎన్నికల ప్రచారం

బల్లికురవ: మండలంలోని కొణిదెన గ్రామంలో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కే లేఖ్పాణి విష్ణు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకే గ్రామంలోని బీసీ కాలనీ, సాయంత్రం గ్రామం, ఎస్సీ కాలనీలో జరిగే ప్రచారంలో అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. మండల స్థాయి, గ్రామస్థాయిలోని నేతలు వైఎస్సార్ అభిమానులు ప్రచార కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని సర్పంచ్ కోరారు.

వాహనాల తనిఖీ

మార్టూరు: ఎటువంటి రశీదులు, బిల్లులు లేకుండా బంగారు, వెండి ఆభరణాలు తరలిస్తున్న ఓవ్యక్తి నుంచి ఆదివారం సాయంత్రం మార్టూరు పోలీసులు 80 గ్రాములు బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్సై సైదా వివరాల మేరకు.. మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన బంగారు వ్యాపారి కొల్లిపర సుపేరావు బైకును పోలీసు స్టేషన్ ముందు సీఐ ఎస్వీ రాజశేఖర్ రెడ్డి సోదా చేశారు. ఎటువంటి బిల్లులు, రశీదులు చూపలేక పోవడంతో ఆభరణాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సైదా తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం

చీరాల: ధృతి సూపర్ స్పెషాలిటి క్లినిక్స్ చీరాల ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఆదివారం చీరాలలోని ఎంజీసీ మార్కెట్‌లోని అసోసియేషన్ ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ధృతి హాస్పిటల్ అధినేత డాక్టర్ రేవూరి హరికృష్ణ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఈపూరుపాలెం జెడ్పీబాలికల హైస్కూల్‌లో నాడు-నేడుతో ఏర్పాటు చేసిన ఆర్చి


నాడు-నేడుతో రూపురేఖలు మారిన ఈపూరుపాలెం జెడ్పీబాలికల హైస్కూల్


పేరాలలోని మున్సిపల్ హైస్కూల్‌లో తరగతి గోడలపై చిత్రాలు

అవి బడులు కాదు.. దేవాలయాలు

- సర్కారు బడులకు కార్పొరేట్ సొబగులు
- నాడు-నేడు పనులతో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు
- వైఎస్సార్ సీపీ హయాంలో రూపురేఖలు మారిన సర్కారు బడులు



చీరాల అర్బన్: ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమంలో అగ్రగామిగా నిలిచింది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముందుగా కావాల్సినవి మౌలిక వసతులు. ఈవసతులను కల్పిస్తే ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. సరిగా ఇదే పనిచేశారు సీఎం జగన్ మోహన్ రెడ్డి. ముఖ్యంగా పేద ప్రజల చదువుకు కోట్ల రూపాయలకు నిధులు ఖర్చు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు శిథిలమైన భవనాలు, చాలీచాలని గదులు, ప్రహరీ లేని భవనాలు, నేలబారు చదువులు


ఏఆర్ఎం హైస్కూల్‌లో నాడు-నేడుతో ఏర్పాటు చేసిన మంచినీటి సదుపాయం

గుర్తుకు వచ్చేవి. నిరుపేదలు తప్ప ఆ పాఠశాలల వైపు కన్నెత్తి చూసేవారు కాదు. ఆ పరిస్థితులు మారాలని సంకల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్కారు బడుల రూపురేఖలను మార్చివేశారు. నాడు-నేడు కింద నిధులు కేటాయింపులు చేసి కార్పొరేట్ స్కూళ్లకు కన్నుకుట్టేలా సర్కారు బడులను తీర్చిదిద్దారు. కార్పొరేట్ స్కూల్ కన్నా మెరుగైన వసతులు కల్పించి అందరి చూపు ప్రభుత్వ పాఠశాలల వైపు చూసేలా సర్కారు స్కూళ్లకు ఒక గుర్తింపు తెచ్చారు. చీరాల నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాల్లో నాడు-నేడు ఫేజ్ 1,2 కింద సర్కారు బడులు ఎంతో అభివృద్ధి చెందాయి.


పేరాలలోని మున్సిపల్ హైస్కూల్‌లో కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు

వివరాల్లోకి వెళ్తే..

గతంలో ప్రభుత్వ పాఠశాలలంటే పైకప్పు శిథిలమై, గోడలు బీటలు, సరైన మరుగుదొడ్లు వసతులు లేకుండా ఉండేవి. ఫర్నీచర్ కూడా లేక విద్యార్థులు నేలపైనే కూర్చొని తరగతులు వినేవారు. వర్షాలకు తడిచిన పైకప్పులు ఎప్పుడు పడతాయో అనే భయంగా ఉండేవి. ప్రస్తుత ప్రభుత్వం హయాంలో కనీస వసతులు కూడా లేని పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. పాఠశాలలన్ని చదువుల తల్లికి నిర్మించిన దేవాలయాల్లా మారిపోయాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకంలో ప్రతి పాఠశాల కొత్త రూపును సంతరించుకుంది. పిల్లలు స్కూల్‌కు రావాలంటే ఇష్టపడేలా తరగతి గదులు రూపుదిద్దుకున్నాయి. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, గోడలపై విద్యార్థుల ఆలోచనలు రేకెత్తించేలా చిత్రాలతో తీర్చిదిద్దారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కార్పొరేట్ స్కూళ్లకు కన్నుకుట్టేలా ప్రభుత్వ బడులకు వసతులు సమకూరాయి.

అధునాతన సదుపాయాలు..

ఆధునాతన విద్యుత్ బల్బులు, ఫ్యాన్లు, విద్యార్థులందరికీ సురక్షిత మంచినీరు, ప్రాంగణమంతా టైల్స్, ఆధునాతన బెంచీలు ఇలా విద్యావిధానంలో ఓ విప్లవం వచ్చింది. అలానే పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్యా కానుక పేరిట బ్యాగు, బూట్లు, సాక్సులు, నోటుపుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు డిక్షనరీ, వర్క్ బుక్స్, యూనిఫాం, బెల్ట్ అందిస్తున్నారు. మధ్యాహ్న గోరుముద్ద పేరుతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. రోజుకో మెనూ అమలు చేస్తున్నారు. వారానికి ఐదు కోడిగుడ్లు, చిక్కీలు, రాగిజావ అందజేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ టీవీల ద్వారా ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డుల ద్వారా విద్యాబోధన జరుగుతోంది. అలానే విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసి బైజూస్ కంటెంట్‌తో విద్యను బోధిస్తున్నారు. సర్కారు బడులకు నూతన హంగులు రావడంతో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.

నియోజకవర్గంలో నాడు-నేడు ఫేజ్-1,2 అభివృద్ధి ఇలా..

చీరాల మండలంలో ఉన్నత పాఠశాలలు	13
ప్రాథమిక పాఠశాలలు	40
విద్యార్థుల సంఖ్య	5500
నాడు-నేడు ఫేజ్-1 పాఠశాలలు	22
ఖర్చు చేసిన మొత్తం	రూ.5.17 కోట్లు
నాడు-నేడు ఫేజ్-2లో పాఠశాలలు	20
ఖర్చు చేసిన మొత్తం	రూ.3.96 కోట్లు

వేటపాలెం మండలంలో ఉన్నత పాఠశాలలు	6
ప్రాథమికోన్నత పాఠశాలలు	9
ప్రాథమిక పాఠశాలలు	32
విద్యార్థుల సంఖ్య	5900
నాడు-నేడు ఫేజ్-1 పాఠశాలలు	12
ఖర్చు చేసిన మొత్తం	రూ.1.66 కోట్లు
నాడు-నేడు ఫేజ్-2 పాఠశాలలు	31
ఖర్చు చేసిన మొత్తం	రూ.6.66 కోట్లు

ఇది బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం


ప్రచార రథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

- ముమ్మరంగా చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ ప్రచారం
- గాంధీనగర్ ప్రచారంలో అడుగడుగునా బ్రహ్మారథం


మండుటెండలో నడుస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న వెంకటేష్

చీరాల: సీఎం జగన్ మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల పక్షమని చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో వెంకటేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీ మొత్తం వైఎస్సార్ సీపీ హోరుతో గళమెత్తింది. గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఇంటిని, ప్రతీ వ్యక్తిని ఆప్యాయంగా పలుకరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అభ్యర్థి వెంకటేష్ మాట్లాడుతూ చీరాల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా పనిచేశామన్నారు. నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణాన్ని తీసుకువచ్చి అందరికీ అండగా నిలిచామని చెప్పారు. మరోమారు చీరాలను సుందరీకరణ చేసి అభివృద్ధిలో కరణం మార్క్ చూపిస్తామన్నారు. చీరాల సీటును సీఎం జగనన్నకు గిఫ్ట్‌గా అందిస్తామని వెంకటేష్ అన్నారు. 2019లో సీఎంగా అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు.

ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..

ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని, కొద్దిజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ స్పీడ్‌ను తట్టుకునే పార్టీలు లేవని ఎద్దేవా చేశారు. ఓటర్లందరూ జగనన్నను సీఎంగా మళ్లీ గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సంక్షేమ పథకాలు అన్నీ వర్గాలను ఆదరించి అక్కున చేరాయన్నారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పార్టీ విజయానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి పూర్తిగా సహకారం అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అందరం అండగా నిలవాలన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని గుర్తుంచుకుని ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గోలి స్వాతి, మల్లెల లలిత, బత్తుల అనీల్, అరుణ్, పార్టీ నాయకులు శివపార్వతి, అద్దంకిరెడ్డి, జ్వాలా, వెంకటేశ్వరమ్మ, నాగరాజు, రాజారెడ్డి, చెంచురెడ్డి, రాఘవ, ఆర్‌బీకే చైర్మన్లు, వార్డు ఇన్‌చార్జిలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో సీఎం జగన్


చర్చిలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

బల్లికురవ: పేదల హృదయాల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. సీఎం జగన్ రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని కోరుతూ ఆదివారం కొప్పరపాడు హోసన్న మందిరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కులమత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికి పింఛన్లు అంద జేసిన జగనన్న మీద చంద్రబాబు, పవన్‌కల్యాణ్, ఎల్లో మీడియాతో జతకట్టి అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. సర్వమానవాళికి ఒక రక్షకుడైన ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్, ముగింపులో భాగంగా ఆదివారం చర్చిలో పాస్టర్ సాలెం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి, బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి నందిగం సురేష్ విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని సర్పంచ్ బండారు వెంకాయమ్మ గురవయ్య, స్థానిక నేతలు ఎం. దానా నాయక్, బండారు శ్రీను, బుర్రి ఆంజనేయులు ప్రకటించారు. ప్రార్థనల్లో భాగంగా బండారు ఏసు సుమారు 1000 మందికి చర్చివద్ద అన్నసంతర్పణ చేశారు.

పూర్ణచందుకు పుట్టంరాజు పురస్కారం


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘాల సభ్యులు

అద్దంకి: చిన్న మురళీ కృష్ణ కార్యాయలంలో ఆదివారం సాహితీ మిత్రమండలి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర స్థాయి పురస్కారం-2024 కరపత్రాలు ఆవిష్కరించారు. పురస్కారాన్ని ఆయుర్వేద వైద్యుడు శతాధిక గ్రంథకర్త కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జీవీ పూర్ణచందుకు ఈనెల 21న అందజేయనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి వెల్లడించారు. గ్రంథకర్త సాహిత్య వివరాలను డీవీఎం సత్యనారాయణ వివరించారు. కార్యక్రమంలో ఆయా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితం ఆదర్శం


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం, నిర్వాహకులు

కారంచేడు: స్వామి వివేకానందుడి జీవితం నేటి తరాల విద్యార్థులకు ఎంతో ఆదర్శంగా ఉంటుందని హెచ్ఎం ఏ ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన వివేకానందస్వామి వారి జీవితంపై సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు అందించారు. చీరాలకు చెందిన శ్రీరామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు ఈ పోటీలలో విజేతలైన సీహెచ్ యెహోషువా, సీహెచ్ అబ్రహాం, శ్రీవల్లిక, పవిత్ర, సుష్మలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సేవా సమితి నిర్వాహకులు వీఎస్ఎన్ మూర్తి, కే మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం


ట్రస్టు ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు అందుకున్న పలువురు ప్రముఖులు

చీరాల అర్బన్: బత్తుల సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రోటరీ క్లబ్‌లో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన 9 మందికి బత్తుల సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో పురస్కారాలు అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్ హాజరై మాట్లాడుతూ సన్మాన గ్రహీతలపై ఇంకా బాధ్యత పెరిగిందన్నారు. సభా నిర్వహణను ప్రముఖ కవి బీరం సుందరరావు నిర్వహించగా విశిష్ట అతిథులుగా డాక్టర్ ఐ.బాబూరావు, ఐ.సుభాషిణి, భాగి కృష్ణమూర్తి, కోడూరి ఏకాంబరేశ్వరబాబు, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ బోళ్ల లక్ష్మీభవానిలు పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన కోన రమణరావు, డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, వంగర శ్రీధర్, కొసనం నాగమాంబ, సజ్జా వెంకటేశ్వర్లు, గాదె హరిహరరావు, ఆవుల దయాకరరెడ్డి, మంత్రి కృష్ణమోహన్, మాజేటి వెంకటసుబ్బయ్య శాస్త్రిలకు ఉగాది పురస్కారాలు అందించారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. చీరాల ప్రాంత కవులు ఉగాది ప్రాశస్త్యం గురించి కవితా గానం ఆలపించారు. వర్తమాన రాజకీయ అంశాలు, వివిధ పండుగల నేపథ్యం, సామాజిక సమస్యల ఇతివృత్తాలతో కవులు తమ కవితలను వినిపించి ఆహూతులను అలరింపచేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి, కార్యదర్శి వడలి రాధాకృష్ణ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు తిమ్మన శ్యామసుందర్, ఏ.నాగవీరభద్రాచారి, పి.భానుచంద్రమూర్తి, వై.యల్లమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక


భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం


భోజనం వడ్డిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక నిలుస్తుందని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం మసీద్ సెంటర్‌లోని మక్కా మసీద్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా వారు మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం వారు ఇఫ్తార్ విందులో భాగంగా ముస్లింలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్టూరుకు ఎన్నికల పరిశీలకుడు రాక

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక విజయలక్ష్మి కళ్యాణ మండపంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సమావేశంలో పర్చూరు నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకుడు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి పర్చూరు పార్టీ అభ్యర్థి యడం బాలాజీ పాల్గొనున్నట్లు వారు తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటా


గొట్టిపాటి భరత్

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్ సీపీ, వైఎస్ జగన్ మోహనరెడ్డితో నా ప్రయాణం కొనసాగుతుందని.. పార్టీకి అండదండలుగా ఉంటూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని వైఎస్సార్‌సీపీ యువనాయకుడు గొట్టిపాటి భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది రోజులుగా పర్చూరు నియోజకవర్గంలో తనపై వస్తున్న పుకార్లను, వదంతులను ఎవరూ నమ్మవద్దని ఆయన కోరారు.

ముస్లింలకు మేలు చేసింది వైఎస్సార్ సీపీనే


ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

- ఇంకొల్లులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న బాలాజీ

ఇంకొల్లు (చినగంజాం): రాష్ట్రంలో ముస్లింలకు మేలు చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. ఇంకొల్లు మండల కేంద్రం ఇంకొల్లులో ఆయన శనివారం రాత్రి ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు వచ్చారు. గ్రామంలోని జామియా మసీదు ఆవరణలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు శాలువా కప్పి ఆయనను మసీదులోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రార్థనలు చేశారు. ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మతపెద్దలతో స్థానిక సమస్యలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. స్థానిక ముస్లింలతో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో అవకాశాలు కల్పించారన్నారు. ఆయన చేసిన మేలును ముస్లింలు మరవకూడదన్నారు. కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ ఉమ్రాన్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, మౌజన్ పఠాన్ నజీర్ ఖాన్, మసీదు కమిటీ కార్యదర్శి మస్తాన్ వలి, మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, వైస్ సర్పంచ్ సయ్యద్ లతీఫ్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ సుభాని, సుభాని, మార్టూరు మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి, వైస్ సర్పంచ్ కాకోలు రామారావు, షేక్ మాలిక్, షేక్ షమీమ్, షేక్ మాలిక్, షేక్ బాబుల్లా తదితరులు పాల్గొన్నారు.